# ఉప్పల్ అభివృద్ధే లక్ష్యం



సాయినగర్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

చర్లపల్లి, డిసెంబర్ 15 : ఉప్పల్ నియోజకవర్గం సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని సాయినగర్‌లో సుమారు రూ. 18లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, ఏఈ స్వరూపలతో కలిసి ప్రారంభించారు. మాజీ కార్పొరేటర్ ధన్‌పాల్‌రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్,కాలనీ అధ్యక్షుడు సారా వినోద్, కాలనీవాసులు రామ్‌చందర్‌షా, భాస్కర్‌రెడ్డి, వీరస్వామి, రమేశ్‌రెడ్డి, రాజు, విశ్వనాథ్, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, కృష్ణకుమార్, శ్రీకాంత్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, నేమూరి మహేశ్‌గౌడ్, నారెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, జాండ్ల సత్తిరెడ్డి, తాళ్ల వెంకటేశ్‌గౌడ్, సారా అనిల్, కృష్ణ, శ్రీకాంత్‌రెడ్డి, రహీం, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

### డివిజన్ల అభివృద్ధికి కృషి

రామంతాపూర్ : ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను మరింత అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. శుక్రవారం నాచారం డివిజన్‌లోని కార్తికేయనగర్ ప్రధాన రహదారిలో రూ. 80 లక్షలతో నిర్మించిన బ్రిడ్జిని కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్తికేయనగర్‌లో బ్రిడ్జి నిర్మాణం పూర్తయినందున అంబేద్కర్ విగ్రహం వద్ద ఉన్న బ్రిడ్జిని త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. రూ. 94 లక్షల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఏఈ లింగారావు, వర్క్‌ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

### ముక్కోటి ఏకాదశికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

మల్లాపూర్ : మంగపురంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో 23నుంచి నిర్వహించే ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వార దర్శనానికి రావాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి శుక్రవారం కార్పొరేటర్ ప్రభుదాస్ ఆలయ ఈఓ రవీందర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేశారు. కృష్ణమూర్తి, మల్లేశ్‌గౌడ్, సుధాకర్‌గుప్త, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

## వీధికుక్కల నియంత్రణకు పకడ్బందీ చర్యలు



సమావేశంలో పాల్గొన్న మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, అధికారులు

పీర్జాదిగూడ, డిసెంబర్15: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వీధికుక్కల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు మేయర్ జక్క వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో వీధి కుక్కల నియంత్రణపై మున్సిల్ అధికారులతోపాటు, బ్లూక్రాస్ అధికారులు, జిల్లా యానిమల్ వెల్ఫేర్ బోర్డు సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మట్లాడుతూ కార్పొరేషన్‌లో కుక్కల జనన నియంత్రణతోపాటు రెబిస్ వ్యాధి నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.మున్సిపల్ కమిషనర్ ఇస్లావత్ నమ్య, బ్లూక్రాస్ సొసైటీ డైరెక్టర్ ఎన్‌ఎస్‌కే కుమారి, యానిమల్ వెల్ఫేరే బోర్డు సభ్యులు ప్రవల్లిక పాల్గొన్నారు.

### రాజీవ్ గృహకల్పలో వీధికుక్కల పట్టివేత

ఘట్‌కేసర్ : పోచారం మున్సిపాలిటీ పరిధి రాజీవ్ గృహకల్పలో శుక్రవారం బ్లూక్రాస్ స్వచ్ఛంద సంస్థ, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వీధికుక్కల నియంత్రణ కార్యక్రమం చేపట్టారు. మున్సిపల్ సిబ్బంది 22 వీధి కుక్కలను పట్టుకుని సంరక్షణ కేంద్రాలకు తీసుకెళ్లారు. మున్సిపల్ చైర్మన్ కొండల్‌రెడ్డి, కమిషనర్ వేమనరెడ్డి పర్యవేక్షించారు. బ్లూక్రాస్ ప్రతినిధులు ప్రవల్లిక, కుమారి పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాల కూల్చివేత

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 15 : మండలంలోని ప్రతాపసింగారంలోని ప్రభుత్వ స్థలంలో వెలిసిన అక్రమ నిర్మాణాలను శుక్రవారం మండల రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. ప్రతాపసింగారం సర్వే నంబర్ 378లోని ప్రభుత్వ భూమిలో కొందరు అక్రమంగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టడంతో విషయం తెలుసుకున్న తాసీల్దార్ జి.కృష్ణ సిబ్బందితో వెళ్లి కూల్చివేయించారు. ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి



అనురాగ్ యూనివర్సిటీలో జరిగిన సదస్సులో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 15 : విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని అనురాగ్ యూనివర్సిటీ డీన్ జి కృష్ణమూర్తి అన్నారు. మండలంలోని వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీలో విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక విషయాలపై అవగాహన కల్పించేందుకు కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగం, స్ప్రింజర్ సంయుక్త ఆధ్వర్యంలో ఐసీఏసీఐఐ–2023 అంతర్జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అన్నిరంగాల్లో రాణించేందుకు కృషి చేయాలన్నారు. సదస్సులో కళాశాల కన్వీనర్ శ్రీదేవి, కోకన్వీనర్ బాలకృష్ణ, సమన్వయకర్తలు శ్యామ్‌ప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## సహజయోగ యువశక్తి సమ్మేళనం



పీర్జాదిగూడ, డిసెంబర్ 15: అంతర్జాతీయ సహజయోగ యువశక్తి సమ్మేళనాన్ని పురస్కరించుకుని శుక్రవారం మేడిపల్లిలోని శ్రీమాతాజీ నిర్మలాదేవి సహజయోగా ఆశ్రమంలో సమ్మేళనం నిర్వహించారు. అనంతరం మేడిపల్లి నుంచి పళని కన్వెన్షన్ వరకు సుమారు 2 వేల మంది సహజయోగులు మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ కృష్ణప్రసాద్, యోగసాధకులు పాల్గొన్నారు.

### వాడుకున్న డబ్బులను చెల్లించేందుకు దొంగతనం..

## క్యాంటీన్ క్యాషియర్‌కు రిమాండ్

ఘట్‌కేసర్ రూరల్,డిసెంబర్ 15: వాడుకున్న డబ్బులను యజమానికి చెల్లించేందుకు దొంగగా మారిన క్యాంటిన్ క్యాషియర్ శుక్రవారం కటకటాల పాలయ్యాడు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి తెలిపిన వివరాలు.. యాదాద్రి జిల్లా బీబీనగర్ ఏయిమ్స్ దవాఖానలోని క్యాంటిన్‌లో మధ్యప్రదేశ్ వాసి హరేంద్రసింగ్(23) క్యాషియర్ పని చేస్తున్నాడు. ఈ క్రమంలో హరేంద్రసింగ్ క్యాంటిన్‌కు సంబంధించి రూ. 70వేలకుపైగా సొంతానికి వాడు కున్నాడు. ఆ డబ్బులు చెల్లించాలని యజమాని ఒత్తిడి చేయడంతో హరేంద్రసింగ్ చోరీలను ఎంచుకున్నాడు. శుక్రవారం ఘట్‌కేసర్ పట్టణం ఎదులాబాద్ రోడ్డులోని సౌత్ ఇండియన్ బ్యాంక్ వద్ద మహిళ చేతిలోని నగలు, నగదు ఉన్న బ్యాగ్‌ను లాక్కుని పారిపోయాడు. అక్కడే ఉన్న పాత్రికేయుడు గుర్రం రమేశ్ గమనించి అతడిని వెంబడించి పట్టుకుని బ్యాగ్‌ను స్వాధీనం చేసుకుని మహిళకు అప్పగించాడు. అనంతరం నిందితుడిని పోలీసులకు అప్పగించగా వారు రిమాండ్‌కు తరలించారు. కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

### దొంగను పట్టుకున్న విలేకరిని అభినందించిన ఎంపీపీ

మహిళ చేతిలోని నగలు, నగదు ఉన్న బ్యాగ్‌ను లాక్కుని పోతున్న దొంగను పట్టుకుని పోలీసులకు అప్పగించిన విలేకరి గుర్రం రమేశ్‌ను ఎంపీపీ ఏనుగు సుదర్శన్ శుక్రవారం అభినందించి సన్మానించారు. ఎంపీపీతోపాటు స్థానికులు పలువురు రమేశ్‌ను అభినందించారు.

## కీసర అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు



శుద్ధి చేసిన విగ్రహాలకు పూజలు చేస్తున్న వేదపండితులు

కీసర, డిసెంబర్ 15; కీసరలో శ్రీహరిహరిపుత్రవరాల అయ్యప్ప స్వామి దేవస్థానం ప్రారంభోత్సవంలో భాగంగా వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం మూడో రోజు వేద పండితులు వెంపటి సాయికిరణ్‌శర్మ, సందీప్‌శర్మ ఆధ్వర్యంలో విగ్రహాలను జలాధివాసం నుంచి తీసి ఆలయ ప్రాంగణం వద్ద అయ్యప్ప మాలధా రులు, భక్తులతో కలిసి పంచామృతంతో శుద్ధిచేశారు. అనంతరం పూజలు, హోమాలు నిర్వహించి తీర్థ ప్రసాదవితరణ గావించారు. కీసర మాజీ ఎంపీటీసీ బెలిదే రమేశ్‌గుప్తా అయ్యప్ప మాలధారులు, భక్తులకు అన్నదానం చేశారు. శనివారం సైతం పూజలు, హోమాలు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో అయ్యప్ప భక్తమండలి సభ్యులు, సర్పంచ్ నాయకపు మాధురీవెంకటేశ్, ఎంపీటీసీ రమేశ్‌శర్మ, పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, స్థానిక నేతలు మల్లారెడ్డి, ఉమాపతిశర్మ, వెంకటేశ్, రమేశ్‌యాదవ్, జంగయ్యాయాదవ్ పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

I, Dr. P. Narasimha Reddy, S/o. Late Sri. Venkat Reddy, aged about 83 years, Occ: Pro Chancellor of Sreenidhi University, Yamnampet Ghatkesar, Medchal-Malkajgiri District. R/o. H. No. C-36. Brindavan, D.D. Colony, Bagh Amberpet, Hyderabad - 500013.

I lost original Sale Deed document No.5059/2017 & its Link documents vide doc. No.265/1969 & Doc. No.22 Book IV/2012 (GPA) pertaining to Plot No. 553, in Sy.no.128 to 132, situated at Yamnampet, Pocharam Municipality. Medchal-Malkajgiri District which belongs to my family members i.e.. 1) R. Rajashekar Reddy S/o. R. Ravinder Reddy, 2) P. Vijaya Vasavi W/o. P. Krishna Reddy, when I took for photocopying on 12.12.2023 and I kept on my table. Thereafter, when I verified at about 2.00 pm to obtain photo copies, the same were not found/missing from my table. If found, please return the above said original sale deed and link documents to me at the below-mentioned address.

P. NARSIMHA REDDY
C-36, Brindavan, DD Colony
Bagh Amberpet. Hyderabad - 500 013.
Mob: 9848981810, 8892699999

**PUBLIC NOTICE**

This is to inform the general public that **Jaya Mohanraj** is the owner of House No. 63 (S.C.B.No. 8-08-105), land admeasuring 282 Sq.yds., GLR Survey No.30-1434, situated at Doveton Bazar, Bolarum, Secunderabad, who acquired the same vide Registered Deed of Gift For Love And Affection No. 58/1990 dated 9-1-1990 and Registered Settlement Deed No. 1346/2023 dated 20-7-2023. The original link Registered Will doc no.63/1982 dated 26-7-1982 is lost.


Whosoever has found the above mentioned original document and whoever has got any claims or rights over the above mentioned property. Please contact **J.Sivanesan,** Advocate, Contact No. 9393099915 within 7 days from date of publication of this notice.

**PUBLIC NOTICE**
**LOST OF DOCUMENTS**

The General public are here by informed that My client Sri.Chivukula M.R.Rama Sarma S/o. Seetharamaiah R/o. 5-9-355/30/1, Dhara Enclave, DBR Colony, Yapral, Alwal Mandal, Medchal Malkajgiri District 500087, had lost / Misplaced the original documents I. e. Register Sale Deed bearing document no. 3037/1995 Dated. 24th March 1995, SRO. Uppal & Original Link Documents Bearing Documents Numbers 850/2009 Dated:28-04-2009, 849/2009 Dated: 28-04-2009, 2407/2013 07-06-2013, SRO. Kapra, Medchal Malkajgiri District. In respect of property all that the Residential Flat bearing No.115/A, in First Floor of Block -III of "JANAPRIYA TOWNSHIP" with Municipal Door No.3-4-119/III/1154, having plinth area 605 sft (including common areas) along with an undivided share of land admeasuring 12.13 Sq yards or 10.16 Sq Mtrs., out of 5268.80 Sq. yards, in Survey Nos. 167, 168 & 174, Situated at Mallapur Village, under GHMC Kapra Circle, Uppal Mandal, Medchal Malkajgiri District, Telangana. On 25-10-2023 while traveling from yapral to Hi-tension lane yapral, on that effect my client Lodged compliant through Mee-Seva for loss of documents to Police Jawahar Nagar, on 27-10- 2023. If any person/s, found/s, the same may be handed over at the below mentioned address.

Sd/- **G.C.BASAPPA,** Advocate
Off. Address at: #1-6-6/1, Backside Radhika Movie Plex, Anupuram, ECIL, Hyderabad-500062. **Cell:9908888050**

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి శుభాకాంక్షలు



ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం బోయిన్‌పల్లిలోని కార్యాలయంలో ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డిని జేఏసీ వెంకన్న కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

–మల్కాజిగిరి, డిసెంబర్ 15

### వల్లభాయ్ పటేల్ సేవలు మరువలేనివి

మల్కాజిగిరి: సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు మరువలేనివని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రావణ్ అన్నారు. శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా ఎస్పీనగర్‌లోని ఆయన విగ్రహానికి నివాళులర్పించారు.

రామంతాపూర్ : ప్రధాన రహదారిలో ఉన్న పటేల్ విగ్రహానికి కార్పొరేటర్లు కక్కిరేణి చేతన హరీశ్, బండారి శ్రీవాణి వెంకట్‌రావు పూల మాల వేసి నివాళులర్పించారు.

### కేసీఆర్‌ను పరామర్శించిన కార్పొరేటర్



మాజీ ముఖ్యమంత్రి బీఆర్‌ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌ను సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో కార్పొరేటర్, ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి కలిసి పరా మర్శించారు.–మల్లాపూర్, డిసెంబర్ 15 :

### అభివృద్ధి పనుల పరిశీలన

మల్లాపూర్, డిసెంబర్ 15 : మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని కాలనీల్లో ఎలాంటి సమస్యలు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ ప్రభుదాస్ తెలిపారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని మంగపురం కాలనీలో మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, అధికారులతో కలిసి పర్యటించి లక్ష్మీనగర్‌కాలనీలో జరుగుతున్న డ్రైన్ వర్క్ పనులను పరిశీలించారు.

